క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 5న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. కాజీపేట ఫాతిమానగర్‌లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, ప్రశాంత్‌నగర్, రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రాంతాల్లో ఉదయం 9.30గంటల నుంచి 11గంటల వరకు, హనుమకొండ కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ, సర్క్యూట్ హౌస్ రోడ్డు, సుబేదారి చోటీ మసీదు, వినాయక నగర్ ప్రాంతాల్లో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు, మచిలీబజార్, కాపువాడ, ఉజ్జీబేస్, గుండం, రాగన్నదర్వాజ, రాయపుర, బ్రాహ్మణవాడ, అలంకార్ సర్కిల్, వేయి స్తంభాల దేవాలయం, వైస్రాయి గల్లీ, కాకతీయ కాలనీ, సిక్కువాడ, ఏనుగుల గడ్డ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

108 ప్రాజెక్ట్ మేనేజర్‌కు సన్మానం



హన్మకొండ అర్బన్: మేడారం మహాజాతరలో 108 అత్యవసర సేవల ద్వారా జాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తులకు సేవలందించడానికి విశేష కృషి చేసిన 108 ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శివకుమార్‌ను కలెక్టరేట్‌లోని 108 ఆఫీస్‌లో సిబ్బంది సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ఎం.లక్ష్మణ్, లకావత్ బాలాజీనాయక్, టి.చైతన్య, ఎస్.కుమారస్వామి, సోమేశ్వర్, గణపతి, శ్యాంకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వర ఆలయంలో సౌందర్య లహరి పారాయణం



రామన్నపేట: మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శివాలయాల్లో ప్రత్యేక పూజలతోపాటు ఆలయాలను సుందరంగా అలకరిస్తున్నారు. ప్రత్యేక పూజల్లో భాగంగా నగరంలోని మట్టెవాడ భోగేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు పాల్గొని శివానంద లహరి, సౌందర్య లహరి పారాయణాలను సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకుడు అనిల్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

జీతభత్యాలు పెంచండి



న్యూశాయంపేట: ఉద్యోగుల జీతభత్యాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మెసా) ప్రతినిధులు కోరారు. ఈమేరకు రెండవ పే రివిజన్ కమిషన్ (పీఆర్‌సీ) చైర్మన్ ఎన్.శివశంకర్‌ను హైదరాబాద్‌లో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ మెసా రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఏ.ఫారూఖ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి తోఫిఖ ఎర్ రహమాన్, సయ్యద్ సర్వర్ మొహినొద్దీన్, అఖిల్ అహ్మద్, ఎజాజొద్దీన్ అహ్మద్, ఇమ్రాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే పరీక్షలు నిర్వహించాలి

కరీమాబాద్: నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్ కోరారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అన్ని వసతులున్న ప్రభుత్వ పాఠశాలలో కాకుండా ప్రైవేటు పాఠశాలకు పరీక్ష కేంద్రాన్ని కేటాయించడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని వారు ప్రశ్నించారు.

ప్రజాస్వామిక పాలన సాగించాలి



నయీంనగర్: ప్రజాస్వామిక పాలనకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె.గోవర్ధన్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకత్వంపై మోపిన కుట్ర కేసునే భేషరతుగా ఎత్తివేయాలని సూచించారు. గ్రామాల్లో కూంబింగ్, అరెస్టులను నిలిపివేసి ప్రజాస్వామిక పాలన సాగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీనివాస్, ఆరెల్లి కృష్ణ, బండి కోటేశ్వర్‌రావు, నున్నా అప్పారావు, ఏ.రాజేందర్, మొగిలి ప్రతాప్‌రెడ్డి, గంగుల దయాకర్, రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



కాశీ విశ్వేశ్వరాలయంలో జ్యోతి ప్రజ్వలన



మడికొండ: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



వరంగల్: కరపత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర రంగనాథస్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ముఖ్యఅతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన, ధ్వజారోహణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరాలయంలో సోమవారం నుంచి శనివారం వరకు ఆరు రోజుల పాటు మహాశివరాత్రి మహోత్సవాలు జరుగుతాయని వివరించారు. 6వ తేదీన సాయంత్రం 6.10 గంటలకు అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర శివకల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్, సముద్రాల పరమేశ్వర్, గుండేటి కృష్ణమూర్తి, శ్రీరాముల పెద్దన్న, ఓరుగంటి కొమురయ్య, మండల శ్రీరాములు, వైకుంఠం, ఈశ్వరయ్య, ప్రధాన అర్చకులు కక్కిరేణి రవీంద్రనాథ్ శర్మ, గుండేటి రజనీకాంత్, మార్త సందీప్, భాస్కరాచారి, శ్రీనివాసచారి, కల్యాణ్ పాల్గొన్నారు.

మహాశివరాత్రి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి నవరాత్రోత్సవాల వాల్‌పోస్టర్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, భక్తులు పైడిపాల రఘుచందర్, శేఖర్‌రావు, కుర్ల మోహన్, బైరి లింగమూర్తి, పల్లపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

7న హిందూ ముక్తిస్థల్‌లో వటవృక్ష శివపార్వతుల కల్యాణం

వరంగల్: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని హిందూ శ్మశాన వాటికలో వటవృక్ష శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు హిందూ ముక్తిస్థల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బూర రాంచందర్, గోరంటల రాజు తెలిపారు. ఈమేరకు శ్మశానవాటిక ఆవరణలో కల్యాణం కరపత్రాలను కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఒక రోజు ముందు 7వ తేదీన ఉదయం వటవృక్ష సహిత శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేదల కోసం కమ్యూనిస్టుల పోరాటం



కరీమాబాద్: మాట్లాడుతున్న శ్రీనివాసరావు



న్యూశాయంపేట: మాట్లాడుతున్న బాలమల్లేశ్

కరీమాబాద్: పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని జక్కలొద్దిలో గుడిసెలు వేసుకున్న కుటుంబాలకు చెందిన పలువురు వ్యక్తులు సీపీఐలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారం కోసం పాకులాడే బూర్జువా పార్టీలకు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని విమర్శించారు. వరంగల్‌లో కాళిదాస్, హనుమకొండలో భగవాన్‌దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలమల్లేష్, మేకల రవి, కర్రె భిక్షపతి, పంజాల రమేష్, షేక్ బాష్‌మియా, పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, సిరబోయిన కరుణాకర్, అక్కపెల్లి రమేష్, సంగి ఎలేందర్, రామ సందీప్, చందు, శ్యామ్, అనిల్‌రాజు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

న్యూశాయంపేట: ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్ పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తే నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఆ పథకాన్ని ఎత్తివేయడానికి పదేళ్లుగా మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, రాష్ట్ర నాయకులు సృజన్‌కుమార్, జంగయ్య, ఏసు, లింగారెడ్డి, కర్రె భిక్షపతి, కర్రె లక్ష్మణ్, ఎల్లేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

‘తపాలా’ సేవలను కేంద్రం గుర్తించాలి



సభలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

కాజీపేట రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ – ఆల్ ఇండియా గ్రామీణ్ డాక్ సేవక్స్ యూనియన్) 12వ ద్వైవార్షిక జాతీయ మహాసభలు కాజీపేట ఫాతిమా నగర్ బాలవికాస సెంటర్‌లో సోమవారం ముగిశాయి. ఈ సదస్సులో వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లు, సమస్యలను వెంటనే కేంద్రం పరిష్కరించాలని సూచించారు. వారికి ఉద్యోగ భద్రతకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా దినోత్సవం

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉమెన్స్ సెల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నట్లు మహిళా గ్రీవెన్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, గౌరవ అతిథులుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి హాజరవుతారని తెలిపారు.

వరంగల్‌లో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

కరీమాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మంగళవారం వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్‌కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు అశ్వినితానాజీ వాకాడే, సంధ్యారాణితోపాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు హాజరై మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: కేంద్ర ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సుమారు ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు వారి డిమాండ్లను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని ఎంసీపీఐ (యూ) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎస్‌రెడ్డి హంసారెడ్డి విమర్శించారు. ఈ మేరకు రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి రైతులు గతంలో మలిదశ పోరాటానికి పూనుకున్నారని తెలిపారు. మిలిటరీ బలగాలు మోహరించి రబ్బర్ బులెట్లు ప్రయోగించి ఢిల్లీ సరిహద్దులోనే కర్షకులను అడుకున్నారని తెలిపారు. రైతు ఉద్యమంలో మరణించిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి, శ్రీనివాసరావు, కార్యకర్తలు శేఖర్, పావని, సరిత పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై చైతన్య ర్యాలీ

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళా సాధికారత విభాగం, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వరంగల్ నేతృత్వంలో మహిళా సాధికారితపై విద్యార్థులు సోమవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఏ.పావని, ఎన్.హరిత హాజరై మాట్లాడారు. ఉపాధి చూపించే మెరుగైన విద్యను నేర్చుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ప్రగతి సాధించాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడు సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో రుద్రరాణి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

కళాశాలలో పలు విభాగాల పరిశీలన

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పలు విభాగాలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి సోమవారం సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, పరీక్షల విభాగం, కార్యాలయ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని పలువురు విభాగాల అధిపతులకు సూచించారు. పరీక్షల ఫలితాలను 45 రోజుల్లోపు వెల్లడించాలని ఆదేశించారు. లైబ్రరీలో పుస్తకాలు, పత్రికలు, జర్నల్స్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిస్తున్న జ్యోతి

టాలెంట్ సెర్చ్, ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రశంసపత్రం అందుకుంటున్న విద్యార్థి



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

హసన్‌పర్తి: చుక్కా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2023–2024లో హసన్‌పర్తి మండలం ఎల్లాపురం సమీపంలోని ఆర్బిట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. ఏడవ తరగతి విద్యార్థి ఎం.అభిరామ్ (స్టేట్ ఫస్ట్ ర్యాంకు), 9వ తరగతి విద్యార్థి ఏ.విశాల్‌రెడ్డి (స్టేట్ సెకండ్ ర్యాంక్), పదవ తరగతి విద్యార్థి కే.సుహాన్‌రెడ్డి (స్టేట్ థర్డ్ ర్యాంకు), జి.వినీత్ (ఫోర్త్ ర్యాంక్) సాధించారని వివరించారు. ఈమేరకు ఆ విద్యార్థులను కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హరికారెడ్డి, ఉపాధ్యాయులు వాసుదేవారెడ్డి, స్వప్న, కల్యాణి, సారంగపాణి, మహీదాబేగం, అన్వేష్ అభినందించారు.

క్వెస్ట్ ఒలింపియాడ్‌లో..

కాశిబుగ్గ: రాష్ట్రస్థాయి క్వెస్ట్ (మ్యాథ్స్) ఒలింపియాడ్‌లో కాశిబుగ్గకు చెందిన బాలజ్యోతి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు భార్గవ్ 7వ ర్యాంకు, పూజిత్ మహేంద్ర 11వ ర్యాంకు, బి.సాత్విక్, బి.సిద్ధార్థ 14వ ర్యాంకు, ఎం.అఖిల్ 27వ ర్యాంకు సాధించారని వివరించారు. ఈమేరకు పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దేవిక, గణిత ఉపాధ్యాయుడు ఎండీ.అక్రమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు గ్రేటర్ యూత్ అధ్యక్షుడిగా అనిల్



హసన్‌పర్తి: జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ యూత్ అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన గరిగె అనిల్ నియమితులయ్యారు. ఈమేరకు జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు అంకేశ్వర రామచందర్ సోమవారం ప్రకటించారు.

బీజేపీ 12వ డివిజన్ అధ్యక్షుడిగా విప్ప సుధాకర్



దేశాయిపేట: దేశాయిపేట 12వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా దేశాయిపేటకు చెందిన విప్ప సుధాకర్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

33వ డివిజన్ అధ్యక్షుడిగా ముద్దసాని కృష్ణ



ఖిలా వరంగల్: బీజేపీ వరంగల్ 33వ డివిజన్ అధ్యక్షుడిగా పెరకవాడకు చెందిన ముద్దసాని కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని సోమవారం అందుకున్నారు.

ఉద్యమకారులకే బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హన్మకొండ: బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని, కేసుల పాలైన ఉద్యమకారులకే వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు బొల్లికొండ వీరేందర్, జోరిక రమేష్, బోడ డిన్న, బండి రజనికుమార్ సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కనిపించకుండా తర్వాత పార్టీలోకి వచ్చి పదవులు అనుభవించి, ఇప్పుడు తమ కుటుంబం నుంచి అవకాశం కల్పించాలని కోరుతూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న వారికి అవకాశం కల్పించొద్దన్నారు. తమ నలుగురిలో ఎవరికీ అవకాశం ఇచ్చినా తాము పరస్పరం సహకరించుకుని గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



హసన్‌పర్తి: రక్తదానం చేస్తున్న కార్యకర్తలు

హసన్‌పర్తి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు జన్మదిన వేడుకలను సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. అనంతరం, ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు అనిల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ రవి, మాజీ సర్పంచ్ రవి, మదన్‌గౌడ్ పాల్గొన్నారు. భీమారం, వంగపహాడ్‌ల్లోని పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్, పొన్నాల రఘు, గడ్డం శివరాంప్రసాద్, మార్త రవి, నాయకులు సారంగపాణి, మార్క్ రాజు, ఆకుల కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

మడికొండ: ఎమ్మెల్యే నాగరాజు జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి మార్నేని వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్, పైడిపాల రఘుచందర్, బైరి లింగమూర్తి, 64వ డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, పల్లపు అర్జున్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రిపేరింగ్ షాపులో అగ్ని ప్రమాదం

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ 6వ డివిజన్ నయీంనగర్ మూడు చింతల్ వద్ద అశ్విని రిఫ్రిజిరేటర్ రిపేరింగ్ షాప్‌లో విద్యుదాఘాతంతో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఫైర్ ఆఫీసర్ ఏ.నాగరాజు, సిబ్బంది ఏ.రూప్ సింగ్, కె.వెంకటేశ్వర్లు, ఎండి.రహీమ్, జి.బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే



వివరాలు తెలుసుకుంటున్న కేఆర్.నాగరాజు

ఎంజీఎం: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మోత్యతండాలో సోమవారం విద్యుత్ వైర్లు తెగిపడి తండాకు చెందిన భూక్య రవి(35), రాయపర్తి మండలం గట్టికల్లు శివారు జగన్నాథపల్లి కొత్త తండాకు చెందిన గుగులోతు దేవేందర్(30), తొర్రూరు మండలం జమస్తాన్‌పురం గ్రామం సుందర్ నాయక్‌తండాకు చెందిన బానోతు సునీల్ (19) మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన బాలుడు జశ్వంత్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో ఆస్పత్రిలో బాలుడి ఆరోగ్య పరిస్థితిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్ఎంఓ మురళిని ఆదేశించారు.

రెండోరోజు పోలియో చుక్కలు



ఖిలా వరంగల్: పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండో రోజు వరంగల్ విద్యానగర్ కాలనీలోని చాణిక్య విద్యానికేతన్ స్కూల్‌లో పీహెచ్‌సీ డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో అచ్చ వినోద్‌కుమార్, సృజన, పుష్పలత, వనజ, ఎల్లమ్మ, ప్రవీణ్, రహమత్, సుమన్, శ్వేత, సంధ్యారాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై జయశంకర్ విగ్రహం పెట్టాలి

హన్మకొండ: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు కోరారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖను హనుమకొండ సుబేదారిలో సోమవారం విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి నిర్దేశం చేసి, ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు పాల్గొన్నారు.



సీఎంకు రాసిన లేఖ చూపుతున్న శేషు

దళిత క్రిస్టియన్లకే ఎంపీ టికెట్ కేటాయించాలి

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్‌ను దళిత క్రిస్టియన్లకే కేటాయించాలని వరంగల్ ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫెలోషిప్ అధ్యక్షుడు డాక్టర్ డి.ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ, చైర్మన్ ఎం.జోసెఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో దళిత క్రిస్టియన్ల ఓట్లతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 స్థానాలను గెలిచిందని పేర్కొన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, సునీత ఆనంద్‌కుమార్‌లలో ఒకరికి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇమ్మానుయేల్, లాజరస్, పాస్టర్ వినయ్, పాస్టర్ సంతోష్, రంజిత్ జన్ను, దేవానందం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫెలోషిప్ బాధ్యులు